www.prajasakti.com

ప్రజాశక్తి



క్రిస్మస్ వేళ.. చర్చిలు ముస్తాబు..



తణుకులో విద్యుద్దీపాలతో అలంకరించిన చర్చి

పింఛన్ల తొలగింపు నిర్ణయాన్ని..

ఉపసంహరించుకోవాలని ధర్నా

ప్రజాశక్తి - తణుకురూరల్

పింఛన్లు తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కెయువిఎస్ భాస్కరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అనేక రకాల వారికి పింఛన్లు ఇస్తోందని, అయితే ప్రస్తుతం చిన్నపాటి కారణాలతో పింఛన్లు తీసివేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పింఛన్లు పొందుతున్న వారు గత ప్రభుత్వాల నుంచి అర్హత ఉన్న వారే అయినప్పటికీ నోటీసులు జారీ చేసి 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని



డిప్యూటీ తహశీల్దార్ కెయువిఎస్ భాస్కరరావుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నేతలు

లేకుంటే తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం బాధాకరమన్నారు. ప్రభుత్వం పింఛన్ల తొలగింపు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే లబ్ధిదారులతో సచివాలయాల వద్ద ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గార రంగారావు, కామన మునిస్వామి, అడ్డగర్ల అజయకుమారి, పిఎల్ నర్సింహారావు, పి.దక్షిణామూర్తి పాల్గొన్నారు.

ఆకివీడు : పెన్షన్ల రద్దు పేరుతో పేదల పొట్ట కొట్టొద్దని సిపిఎం హెచ్చరించింది. ఈ మేరకు సిపిఎం పట్టణ కార్యదర్శి కె.తవిటి నాయుడు మాట్లాడుతూ పండగ రోజుల్లో అధిక రేషన్ కోసం ఎదురుచూస్తున్న పేదలకు కనీస రేషన్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం పద్ధతి మార్చుకోకుంటే ఉద్యమం చేపడతామని అల్టిమేట్ జారీ చేశారు. కుంటి సాకులతో పేదల పొట్ట కొట్టొద్దన్నారు. పాలకుల చేతకానితనంతో పేదలపై పెత్తనం చేయాలని చూడొద్దన్నారు.

వీరవాసరం సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్!

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేసిన ఎమ్‌డి అహ్మద్ ఆలీ సస్పెన్షన్ అయ్యారు. ఆయన సస్పెన్షన్ అయిన విషయాన్ని భీమవరం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ అధికారి ఒకరు నిర్ధారించారు. అయితే దీనికి కారణాలను వివరించేందుకు ఆయన నిరాకరించారు. ఇటీవల వీరవాసరం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వాస్తవ హక్కుదారులకు చెందిన దస్తావేజుల్లోని రెండు సర్వే నంబర్లకు చెందిన భూముల వివరాలు వేరొకరికి చెందినట్లు సవరించారు. ఈ విషయం వాస్తవ హక్కుదారులు



ఎమ్‌డి అహ్మద్ ఆలీ

సబ్‌రిజిస్ట్రార్‌ను సంప్రదించి తమ దస్తావేజుల్లోని వివరాల ప్రకారం ఆ భూమి తమకు చెందుతుందని వేరొకరికి ఉద్దేశ పూర్వకంగానే నకిలీ ధ్రువపత్రాలతో సవరించారని, తమ న్యాయం చేయాలంటూ సబ్‌రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన దిద్దుబాటు చర్యలు తీసుకోకపోవడంతో వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై మీడియాలో కథనాలు రావడంతో ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించి వీరవాసరం సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకున్నట్టు సమాచారం.

ఆర్‌యుబి 231 ప్రజలకు పెద్ద వరం : మంత్రి మురళీధరన్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరంలో నూతనంగా నిర్మించిన రోడ్డు అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి)ని విదేశాంగ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్, పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.మురళీధరన్ మాట్లాడుతూ ఆర్‌యుబి 231 ప్రజలకు పెద్ద వరమన్నారు. విజయవాడ డివిజన్ అధికారులను ఆయన అభినందించారు. డ్రెయిన్‌ను ఆనుకుని ఆర్‌యుబి నిర్మాణం చేపట్టడంతోపాటు ఏడు నెలల రికార్డుల సమయంలో పూర్తి చేయడం అభినందనీయమన్నారు. అన్ని ముఖ్యమైన నగరాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేస్తోందన్నారు. శాసనమండలి ఛైర్మన్ కె.మోషేన్‌రాజు, ఎంపీ జివిఎల్.నర్సింహారావు, డిఆర్ఎం శివేంద్ర కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఇన్‌ఛార్జి కలెక్టర్ జెవి.మురళి, అధికారులు వి.రాంబాబు, కె.శ్రీధర్, ఎ.శంకర్, ఎంఎస్.నుస్రత్ మంద్రుప్కార్, వి.రవివర్మ, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఆచంట

సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కమిటీ సభ్యులు వద్దిపర్తి అంజిబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. జనవరి 2, 3, 4వ తేదీల్లో భీమవరంలో జరగనున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మృత్యుంజయ కో ఆపరేటివ్ మిల్లు వద్ద జట్టు కార్మికులతో కలిసి మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కుమ్మక్కై పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు అనుగుణంగా సవరణలు చేశాయన్నారు. కార్మిక వర్గానికి హాని చేస్తున్న ప్రభుత్వాలు రాజకీయ శక్తులపై కార్మిక, కర్షకులంతా ఐక్యంగా సమరశీల పోరాటాలను ఏ విధంగా చేయాలో తెలియజేసే కర్తవ్యాలను ఈ మహాసభ రూపొందించనున్నట్లు తెలిపారు. 2న



మాట్లాడుతున్న చింతకాయల బాబూరావు

భీమవరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామనీ కార్మికులు, కర్షకులు, యావన్మంది ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌విఎన్.శర్మ, సిఐటియు నాయకులు చొప్పల మోహన్, ఇళ్ల సోమేశ్వరరావు, ఉన్నమట్ల శాంతారావు, రాంబాబు, మిల్లుజట్టు కార్మికులు బొబ్బా సురేష్, వేండ్ర దుర్గారావు, కడలి సత్యన్నారాయణ, దూడబోయిన దుర్గారావు, వేండ్ర సుబ్బారావు, వేండ్ర నాగరాజు, కేతా మధు, రాపాక కృపావరం, వేండ్ర సూర్యనారాయణ, గుత్తుల శ్రీను, కడలి నరేంద్ర పాల్గొన్నారు.

పెంటపాడు : సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు చింతకాయల బాబూరావు విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాల కార్యాలయంలో కె.శ్యామలారాణి అధ్యక్షన సిఐటియు మండల కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనవరి 2వ తేదీన బహిరంగ సభ, పెద్ద ఎత్తున ర్యాలీ జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, పుల్లారెడ్డి బంకురు నాగేశ్వరరావు, అల్లు సుబ్బారావు, కనకలక్ష్మి, సాయిరెడ్డి, అనురాధ, దూలం ప్రసాద్, బంగారయ్య, రమేష్ పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - పెంటపాడు

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పెంటపాడు పోస్ట్ బేసిక్ స్కూల్లో శనివారం విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎక్కడయితే విద్యాధికులు ఎక్కువగా ఉంటారో ఆ ప్రాంతం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. చదువుతోనే అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ ముడిపడి ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ నాడు-నేడు, అమ్మఒడి, ఫీజు రీఎంబర్స్‌మెంట్, విద్యా కానుక, వసతి దీవెన తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. 2019 ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఇక నుంచి ఏటా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కొట్టు

చేస్తామన్నారు. సభలో ఎంపిపి దాసరి హైమావతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, పెంటపాడు సర్పంచి తాడేపల్లి సూర్యకళ, దర్శిపర్రు సొసైటీ ఛైర్మన్ జి.సాంబయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు మంజూరు

ఇన్‌ఛార్జి డిఆర్ఒ దాసి రాజు

ప్రజాశక్తి - భీమవరం

అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి దాసి రాజు తెలిపారు. శనివారం వెలగపూడి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూనం మాలకొండయ్య పింఛన్లు, రేషన్ కార్డులు, ట్యాబ్‌లు పంపిణీ, ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి దాసి రాజు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దాసిరాజు మాట్లాడుతూ జిల్లాలో 2,18,242 మంది లబ్ధిదారులకు వివిధ రకాల పెన్షన్లు కింద ప్రతినెలా రూ.54.87 కోట్లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. వారిలో 1,86,000 మంది పింఛన్‌దారులకు జనవరి 1, 2023 నుండి అదనంగా పెరిగిన మొత్తం రూ.250లు కలిపి చెల్లిస్తామని తెలిపారు. జనవరి నుంచి మరో 7,468 మంది నూతన పింఛన్ల మంజూరుకు అర్హత సాధించారన్నారు. జిల్లాలో 6,237 మంది లబ్ధిదారులకు సంబంధించిన పింఛన్లను రీవెరిఫికేషన్‌కు సూచించడం జరిగిందన్నారు. వారి వివరాలను పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో ఎంపిడిఒలు పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన అనంతరం మాత్రమే అనర్హతపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో బిపిఎల్, ఎవై రేషన్ కార్డులు కలిగివున్న కుటుంబాలు మొత్తం 5,33,344 ఉన్నాయన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు 3.42 మెట్రిక్ టన్నులు లక్ష్యం కాగా ఇప్పటివరకూ 2.75 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 16,204 ట్యాబ్‌లు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 10,647 పంపిణీ చేశామని తెలిపారు. ఈ నెల 29వ తేదీలోపు నూరు శాతం పంపిణీకి చర్యలు తీసుకున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఒ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఎస్ఒ ఎన్.సరోజ, మెప్మా ఇన్‌ఛార్జి పీడీ పార్వతి పాల్గొన్నారు.

కల్లుగీత సొసైటీలకు కొత్త లైసెన్సులు ఇవ్వాలి

ప్రజాశక్తి - తణుకురూరల్

కల్లుగీత సొసైటీలకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రెన్యువల్ చేయాలని కల్లుగీత కార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం తణుకు సిఐటియు కార్యాలయంలో తణుకు డివిజన్ కార్మికుల సమావేశం గుబ్బల వీరరాఘవు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి మాట్లాడుతూ కల్లుగీత సొసైటీలకు ఐదు సంవత్సరాల కాలపరిమితి ముగిసిందని, సొసైటీలకు కొత్త లైసెన్సులు ప్రభుత్వం ఇవ్వాలని తెలిపారు. కార్మికులకు అనేక విధాలైన సాధ్యం కాని ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేవారు. గీత కార్మికులు కల్లు గీసుకునేందుకు, వృత్తి రక్షణకు ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం విచారకరమన్నారు. కులాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాటు చేసి అన్నదమ్ములుగా ఉన్న గీత



మాట్లాడుతున్న మునిస్వామి

కార్మికులను విడదీసిందన్నారు. గీతకార్మికులకు పెన్షన్ రూ.5 వేలు ఇవ్వాలని, కల్లును శీతల పానీయంగా ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు గుబ్బల వీరరాఘవులు, కట్టా వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, టి.సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, భీమన్న, గంగిశెట్టి, ఆదినారాయణ పాల్గొన్నారు.

అద్దె నేతలకు ప్రాధాన్యతిచ్చి.. స్థానికులను పట్టించుకోరా..

మండల పరిషత్ సమావేశం టిడిపి, జనసేన ఎంపిటిసిలు విమర్శ

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం మండల ప్రజల మద్దతుతో గెలిచిన స్థానిక ఎంపిపి, జెడ్‌పిటిసిలు ఉండగా వైసిపి నాయకులు వారి పార్టీకి చెందిన ఎంపిపి, జెడ్‌పిటిసిలను భీమవరం మండలం నుంచి అద్దెకు తెచ్చుకుని వేదికలపై ప్రాధాన్యతిస్తున్నారంటూ మండల పరిషత్ సమావేశంలో టిడిపి, జనసేన ఎంపిటిసిలు ఘాటుగా విమర్శించారు. మండల పరిషత్ సమావేశం ఎంపిపి వీరవల్లి దుర్గాభవానీ అధ్యక్షతన ఎంపిడిఒ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 23న వీరవాసరం హైస్కూల్‌లో నిర్వహించిన ట్యాబ్ పంపిణీ కార్యక్రమం వైసిపి నాయకులు తమ పార్టీ కార్యక్రమంలా నిర్వహించారని, ఈ విధంగా చేస్తుంటే విద్యాశాఖ ఏంచేస్తోందని ఎంఇఒ వినాయకుడును ఎంపిపి, ఎంపిటిసిలు కొల్లేపర శ్రీనివాసరావు, కడలి నెహ్రూ నిలదీశారు. దీనికి బదులుగా వైసిపి సర్పంచి గూడూరి ఓంకారం, ఎంపిటిసి బొల్లెంపల్లి శ్రీనివాస్‌చౌదరి అభ్యంతరం వ్యక్తం చేస్తూ పక్క మండల నాయకులు వచ్చినప్పుడు గౌరవించుకోవడంలో తప్పులేదన్నారు. ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు గౌరవించుకోనవసరం లేదా అని ఎదురుదాడి చేశారు. దీంతో సమావేశంలో పరస్పర వాగ్వివాదం చోటుచేసుకుంది. మండలంలో మండల అధికారులు అందుబాటులో ఉండాలని ఎంపిపి కోరారు. మండలంలో రూ.1.39 కోట్లతో మండల పరిషత్ ఆమోదం పొందిన పనులను వచ్చే మార్చినాటికి పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఎఇ శ్రీనివాస్‌రావు సభ్యులను కోరారు. దాళ్వాలో వందశాతం ఆయకట్టుకు సాగునీరందిస్తామని ఇరిగేషన్ ఎఇ తెలిపారు. గత సార్వాలో రాయకుదురులో కాల్వల ద్వారా సాగునీరు అందలేదని, ఆక్వా చెరువుల నుండి వదిలిన కలుషిత నీటితో సాగు చేసుకున్నారంటూ ఎంపిటిసి కడలి నెహ్రు సమావేశంలో ప్రస్తావించారు. రైస్‌మిల్లుల్లో పాత మిషన్లు వాడడం వల్ల తేమ శాతంలో తేడాలు వస్తున్నాయని



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వ్యవసాయాధికారి గీతాదేవి తెలిపారు. వైసిపి సభ్యులు మాట్లాడుతూ అధికారులు సమావేశానికి వచ్చే ముందు ప్రభుత్వానికి మచ్చ లేకుండా అన్ని వివరాలతో రావాలన్నారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్‌నాయుడు, ఎంపిటిసిలు వీరవల్లి కనక ఉషారాణి, అంగర కుటుంబరావు, బోను జోత్స్నాదేవి, నాగరాజు పద్మకళ, యాళ్లబండి ఇందిర, గుల్లిపల్లి విజయలక్ష్మి, ఎ.రాము, సర్పంచులు పాల్గొన్నారు.

ధాన్యం అమ్మకాల్లో మిల్లర్ల దోపిడీ

చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ధాన్యం అమ్మకాల్లో రైస్ మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారులుగా ప్రభుత్వం నియమించిన గ్రామ రెవెన్యూ అధికారులు విధులు నిర్వహించడంలో అలసత్వం వహిస్తున్నారని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు విమర్శించారు. ధాన్యం అమ్మకాల్లో ఎదురౌతున్న సమస్యలపై జిల్లాలోని ఆచంట, ఎ.వేమవరం, వల్లూరు, గుంపర్రు, కాంబొట్లపాలెం, రావిపాడు, గుమ్ములూరు గ్రామాల్లో పర్యటించి రైతులనడిగి వివరాలు తెలుసుకున్నామన్నారు. గుంపర్రులో బూరుగుపల్లి సొసైటీ అధ్యక్షుడుగా ఉన్న బొంతు కన్నారెడ్డివద్ద 10,000 రూపాయలు, అదే గ్రామానికి చెందిన పల్లి జార్జిబాబు వద్ద 9500 రూపాయలు తేమశాతం అదనంగా 3 పాయింట్లు చూపించి అప్పనచెరువు వద్ద ఉన్న ఓ మిల్లరు కట్టించుకున్నారన్నారు. రావిపాడులో అడబాల వెంకటేశ్వరరావు మరో ముగ్గురు సభ్యులు పెనుమాదంలోని ఒక మిల్లుకి ధాన్యం తోలగా తేమశాతం అదనంగా చూపించి 10000 రూపాయలు కట్టించుకున్నారన్నారు. అలాగే దిగమర్రు బైపాస్ వద్ద ఇద్దరు మిల్లర్ల, లంకలకోడేరులో మరో ఇద్దరు రైస్ మిల్లర్లు రైతులను తేమశాతం, తరుగు శాతం పేరుతో ఒక్కో రైతు నుంచి వేలాది రూపాయలు దోచుకుంటున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని, విధులలో అలసత్వం వహిస్తున్న కస్టోడియన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇదేం పర్యవేక్షణ..!

పరిశ్రమల్లో ఆగని ప్రమాదాలు

గంజాయి అమ్మకాలకు అడ్డుకట్ట పడేనా?



ప్రభుత్వ విధానాల ఫలితంగా జిల్లాలో వివిధ శాఖల పర్యవేక్షణ, నిఘా విభాగాలు నిద్రావస్థలోకి వెళ్లడంతో చోటుచేసుకుంటున్న వరుస ఘటనలు జనాలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా పరిశ్రమల్లో భద్రతా చర్యలు కొరవడి తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటూ కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక గంజాయి ఎక్కడికక్కడే పట్టుబడుతుండడం వాటి అమ్మకాలు ఆ స్థాయిలో విస్తృతమయ్యే వరకూ పోలీసు నిఘా విభాగం ఏం చేస్తుందనే ప్రశ్నలూ ఉత్పన్నమవుతున్నాయి.

ఫుడ్‌ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంతో జిల్లాలోని పరిశ్రమల్లో నెలకొన్న భద్రతా ప్రమాణాలపై చర్చ తెరపైకి వచ్చింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. మరో ముగ్గురు గాయాలతో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. గతంలో ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెంలో పోరస్ కంపెనీలో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో 12 మంది కార్మికులు దుర్మరణం పాలైన ఘటన అందరికీ తెలిసిందే. దానికి ముందు మొగల్తూరు మండలంలో ఆనంద ఆక్వా పరిశ్రమలో చోటుచేసుకున్న ప్రమాదంలో ఐదుగురు వరకూ మృత్యువాత పడ్డారు. జిల్లాలో పలుచోట్ల పరిశ్రమల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ప్రాణనష్టం సంభవించినప్పుడు అధికారులు హడావుడీ చేయడం మినహా ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపడుతున్న దాఖలాల్లేవు. ఫలితంగా యాజమాన్యాలు సైతం భద్రతా ప్రమాణాలను గాలికొదిలేసి కార్మికుల ప్రాణాలను గాలిలో దీపంలా వేలాడదీస్తున్నాయి. ఫుడ్‌ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఘటనకు సంబంధించి మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇస్తామని సిఐటియు జోక్యంతో యాజమాన్యం ప్రకటించింది. ఈ చర్చల్లో అధికారులు సైతం పాల్గొన్నారు. డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ, ఇతర అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఎవరూ కూడా భద్రతా చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తప్పవని కనీసం హెచ్చరిక కూడా చేయలేదంటే ప్రభుత్వ విధానాలు యాజమాన్యాలకు ఏస్థాయిలో అనుకూలంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కార్మిక శాఖ తనిఖీలు పూర్తిగా కొరవడటమే ప్రమాదాలకు కారణమనేది బహిరంగ రహస్యం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికచట్టాల స్థానంలో లేబర్ కోడ్‌లు తీసుకురావడం మానుకుని, ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తే చాలా వరకూ ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. ఆ దిశగా పాలకులు ఆలోచన చేయాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

గంజాయి విక్రయాలు రెండు జిల్లాల్లోనూ జోరుగా సాగుతున్నాయి. గతంలో ఏలూరు, భీమవరం ప్రాంతాల్లో డ్రగ్స్ వినియోగం సాగుతున్నట్లు పోలీసుల దాడుల్లో బయటపడగానే జిల్లావాసులంతా ఉలిక్కిపడ్డారు. ఆ కేసుల దర్యాప్తు ఏమైందో అధికారులకే తెలియాలి. ఇటీవల జంగారెడ్డిగూడెం, భీమవరం తదితర ప్రాంతాల్లో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. అంటే జిల్లాలోకి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి యథేచ్ఛగా రవాణా అవుతుందనేది స్పష్టమవుతోంది. అలాగే పట్టణ ప్రాంతాల్లో ప్రధానంగా కళాశాల విద్యార్థులే లక్ష్యంగా ఈ గంజాయి అమ్మకాలు సాగుతున్నట్లు గతంలో ప్రచారం ఉండేది. ప్రస్తుతం ఇది మండల కేంద్రాలకూ వ్యాపించినట్లు తెలుస్తోంది. మోటారు సైకిళ్లపై వచ్చి గొలుసు దొంగతనాలకు పాల్పడేవారు, గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ దందాలకు పాల్పడే యువతను పోలీసులు అదుపులోకి తీసుకున్నాక వారు గంజాయి సేవిస్తున్నట్లు తేలుతుండటం పోలీసు అధికారులను సైతం విస్మయపరుస్తోంది. మరి ఇంత విచ్చలవిడిగా జిల్లాలోకి గంజాయి ప్రవేశిస్తున్నా, అమ్మకాలు సాగుతున్నా నిఘా యంత్రాంగం ఏం చేస్తుందో ఉన్నతాధికారులకే తెలియాలి. నిఘా అధికారుల పర్యవేక్షణా లోపాన్ని సరి చేసి గంజాయిని అడ్డుకోకపోతే జిల్లాలో యువత మత్తులో జోగే ప్రమాదం ఉంది.

పల్సర్ పి -150 బైక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉండి

ఉండి - భీమవరం రోడ్డులోని వరుణ్ బజాజ్ షోరూంలో పల్సర్ పి - 150 నూతన మోడల్‌ను కలిసిపూడి, అర్తమూరు గ్రామాల సమాఖ్య ఎంపిటిసి, మానవత మండల అధ్యక్షుడు, విశ్రాంత జవాన్ దంగేటి రామలింగేశ్వరరావు శనివారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్సర్ బైక్‌ను సరికొత్త నూతన హంగులతో విడుదల చేశారని, వాహనదారులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉందని తెలిపారు. సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టుకోవడానికి అనువుగా దీన్ని తయారు చేశారని తెలిపారు. అలాగే హెడ్లైట్లు కూడా లెడ్ ప్రొజెక్టర్ లాంప్ ఆకారం కలిగి దాదాపు కిలోమీటర్ వరకూ దీని కాంతి పడుతుందన్నారు. అనంతరం బజాజ్ షోరూం జిఎం బి.సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ పల్సర్ లేటెస్ట్ వెర్షన్‌గా పి-150 వాహనదారులకు అందుబాటులో ఉండే విధంగా సరికొత్త హంగులతో తీసుకురావడం జరిగిందన్నారు. మా షో రూమ్‌లో కొనుగోలు చేసే ఏ బైక్‌పై అయినా మూడు వేల రూపాయలు వరకు తగ్గింపు ఉందని కస్టమర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం జార్జి, బిఎంపిఎల్‌వి.ప్రసాద్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.



కొత్త బైక్‌ను ఆవిష్కరించి మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మాజీ ఎంపీ జోగయ్య ముఖ్యమంత్రికి లేఖ

ప్రజాశక్తి - పాలకొల్లు

కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే వచ్చేనెల 2వ తేదీ నుంచి తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని మాజీ ఎంపీ, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకుడు చేగొండి హరిరామ జోగయ్య ముఖ్యమంత్రికి శనివారం లేఖ రాశారు. ఈ లేఖలో గతంలో 1956 వరకూ కాపులను బీసీలుగా పరిగణించారని తరువాత మారిన పరిణామాలను ఆయన లేఖలో పేర్కొన్నారు. ఇటీవల రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం జవాబు ఇస్తూ ఇది రాష్ట్ర ప్రభుత్వ అంశం అని తేల్చిందని గుర్తు చేశారు. జగన్‌కు కాపుల అభ్యున్నతికి బలపడడం ఇష్టం లేకుండా ఉన్నారని, తక్షణం ఇడబ్ల్యుఎస్ కోటాలో కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎఒ

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

డీలర్లు ఎరువులు అమ్మేటప్పుడు రైతులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని ఎఒ మద్దాల జయదుర్గామాధురి అన్నారు. శనివారం మండలంలోని ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఒ జయదుర్గామాధురి మాట్లాడుతూ ఎంఆర్‌పికి మించి ఎరువులు అమ్మరాదన్నారు. అమ్మిన ఎరువులు వివరాలు రిజిస్టర్ నమోదు చేయాలని, మిగిలిన ఎరువులను గొడౌన్‌లో ఉంచాలని తెలిపారు. రైతులు తొందరగా ఆకుమడులు వేసుకోవాలని సూచించారు. ఊడ్చిన పంట పొలాల్లో మోడు కుళ్లడానికి తప్పకుండా ఎస్ఎస్‌పి భాస్వరం కలిగిన ఎరువులు వేయాలని తెలిపారు. దాని వల్ల మోడులు తొందరగా కుళ్లుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ సత్యనారాయణ, దుకాణం నిర్వాహకులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో ఇబ్బందులు

ప్రజాశక్తి - మొగల్తూరు

వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు అన్నారు. శనివారం ముత్యాలపల్లి గ్రామంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కరపత్రాలు అందజేసి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం ఖాయమన్నారు. ఆయన వెంట పాలా రాంబాబు, దంపనబోయిన సత్యనారాయణ, కొల్లాటి బాలకృష్ణ, పెంటయ్య, మూలస్వామి, బోళ్ల చంటి ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - మొగల్తూరు

అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పేరుపాలెంసౌత్‌లో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. అనంతరం పేరుపాలెం బీచ్‌లో పర్యటించారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తణుకురూరల్

2023వ సంవత్సరంలో కార్మికులకు కష్టాలు తొలగి సుఖసంతోషాలతో జీవించాలని వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు బళ్ల చిన వీరభద్రరావు అన్నారు. వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ప్రజా సంఘాల భవనంలో యూనియన్ కమిటీ సభ్యులతో ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోతున్నామన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడి హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యర్రా మల్లికార్జునరావు, వీరవల్లి వెంకన్న, తిరునాథం వెంకటేశ్వరరావు, చోరపల్లి రామకృష్ణ, యాతం పెద్దిరాజు, ఆనందం గంగాధరరావు, అందే కోట బసవయ్య, గణేష్ పాల్గొన్నారు.

క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో నలుగురికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. బికాం విద్యార్థులకు డిలైట్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డి.రవితేజ, జె.వంశీబాబు, బి.అఖిలదుర్గ, ఎన్.లక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదిత్య కళాశాలల డైరెక్టర్ ఎస్‌వి.రాఘవరెడ్డి విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.గంగాధర్, వైస్ ప్రిన్సిపల్ ఎం.సురేష్, జి.లక్ష్మీనారాయణ, సిఆర్‌టి అధ్యాపకులు అభినందించారు.

రోటరీ ఆధ్వర్యాన కుట్టుమిషన్లు అందజేత

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు 82 కుట్టుమిషన్లు, విద్యార్థినులకు 24 సైకిళ్లను సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతోందన్నారు. మండలంలోని వేములదీవి వెస్ట్‌ప్రాంతంలో ట్రైనింగ్ సెంటర్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పించే సంకల్పంతో ఆ ప్రాంతంలో శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా రెండో విడతలో మరిన్ని కుట్టు మిషన్లు, సైకిళ్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఫౌండేషన్ ఛైర్మన్ కొట్టు రాంకుమార్, సెక్రటరీ బీడే పార్థసారథి, ట్రెజరర్ చెన్నంశెట్టి నాగు, అందే వెంకటకృష్ణ పాల్గొన్నారు.



మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న సబ్‌కలెక్టర్ సూర్యతేజ



కొత్త బైక్‌ను ఆవిష్కరించి మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

పల్సర్ పి -150 బైక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉండి

ఉండి - భీమవరం రోడ్డులోని వరుణ్ బజాజ్ షోరూంలో పల్సర్ పి -150 నూతన మోడల్‌ను కలిసిపూడి, ఉప్పులూరు గ్రామాల సమాఖ్య ఎంపిటిసి, మానవత మండల అధ్యక్షుడు, విశ్రాంత జవాన్ దంగేటి రామలింగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్సర్ బైక్లను సరికొత్త నూతన హంగులతో విడుదల చేశారని, వాహనదారులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉందని తెలిపారు. సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టుకోవడానికి అనువుగా దీన్ని తయారు చేశారని తెలిపారు. అలాగే హెడ్లైట్లు కూడా లెడ్ ప్రొజెక్టర్ లాంప్ ఆకారం కలిగి దాదాపు కిలోమీటర్ వరకూ దీని కాంతి పడుతుందన్నారు. అనంతరం బజాజ్ షోరూం జిఎం బి.సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ పల్సర్ లేటెస్ట్ వెర్షన్‌గా పి-150 వాహనదారులకు అందుబాటులో ఉండే విధంగా సరికొత్త హంగులతో తీసుకురావడం జరిగిందన్నారు. మా షో రూమ్‌లో కొనుగోలు చేసే ఏ బైక్‌పై అయినా మూడు వేల రూపాయలు వరకు తగ్గింపు ఉందని కస్టమర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం జార్జి, బిఎంపిఎల్‌వి.ప్రసాద్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

బంగారయ్యకు ప్రశంసాపత్రం అందజేత

ఆకివీడు: రాష్ట్రస్థాయిలో వినియోగదారుల ప్రత్యేక సేవకులుగా గుర్తిస్తూ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బొబ్బిలి బంగారయ్యకు ప్రత్యేక గుర్తింపు లభించింది. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో బంగారయ్యకు ప్రశాంసా పత్రం అందజేసి అభినందించారు. పౌర సరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ విజయ సునీత, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ఉదయభాను, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందినట్లు ఆయన తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా వినియోగదారులకు సేవలందించే వ్యక్తులను రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా గుర్తిస్తూ పత్రాలు జారీ చేయడం ఇదే మొదటిసారి అని బంగారయ్య తెలిపారు.

నరసాపురానికి సాయిచంద్ పాదయాత్ర

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా నటుడు సాయిచంద్ చెన్నై నుంచి కాలి నడక దీక్షను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను, ఆశయాలను, నేటి తరానికి గుర్తు చేయాటానికి సాయిచంద్ చేపట్టిన పాదయాత్ర శనివారం నరసాపురం చేరుకుంది. స్థానిక స్వరాజ్యరామం సాయిబాబా ఆలయం వద్ద వైఎన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, విశ్రాంత తహశీల్దార్ ఆత్మూరి వెంకట నరసయ్యలు సాయిచంద్‌కు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దేవకి సుబ్బారావు, అప్పన రాజ్‌కుమార్, సర్వేశ్వరరావు, బాబ్జీ పాల్గొన్నారు.

గ్రంధి వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - భీమవరం

పదవులకు న్యాయం చేసిన మహోన్నత వ్యక్తి గ్రంధి వెంకటేశ్వరరావు అని, ఒక తరం రాజకీయాలను శాసించిన జివిఆర్ మున్సిపల్ ఛైర్మన్‌గా 50 ఏళ్ల స్వర్ణోత్సవాలను ఎంతో వైభవంగా చేశారని పలువురు వక్తలు అన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ గ్రంధి వెంకటేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్, బాలాజీ, చల్లారావు ఆర్థిక సాయంతో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, నరహరిశెట్టి కష్ణ, చెరుకువాడ వెంకటరామయ్య, ఆశ్రమాల నిర్వాహకులు లక్ష్మీ బిహెచ్ సత్యనారాయణ రాజు, ఎన్ఎస్ పాల్, సిహెచ్ అరుణదేవిలు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : మున్సిపల్ మాజీ ఛైర్మన్, సేవా తత్పరుడు, వైసిపి సీనియర్ నాయకులు గ్రంధి వెంకటేశ్వరరావు (జివిఆర్) ప్రథమ వర్ధంతి వేడుకలు పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జివిఆర్ కుమారులు ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్, బాలాజీ, చల్లారావు తండ్రి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. జివిఆర్ చిత్రపటానికి ఆయన సతీమణి వెంకటరత్నం, కుటుంబ సభ్యులు సత్యరాణి, గౌతమి సంవర్ధిని, రాధిక, సునీల్, భువిశ్రీ దంపతులు, రవితేజ, ప్రత్యూష దంపతులు, సాగర్, సుధా దంపతులు, భరత్, ఎన్ఎన్ఎస్.వెంకటేశ్వరరావు, జస్వంత్ శ్రీ ఆదిత్య, మౌనిష్ హారిక దంపతులు, గుద్దటి లక్ష్మీరామారావు, శనక్కాయల గంగాభవాని, వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కల్లుగీత కార్మిక సంఘంలో ప్రముఖులు జుత్తిగ మారియ్య

26న వర్ధంతి సభ

ప్రజాశక్తి - వీరవాసరం


అనేక నిర్బంధాలు, దాడులు, దౌర్జన్యాలు ఎదుర్కొని కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడింది. 1943లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎస్ఆర్ దాట్ల, వీరవల్లి వెంకటకనకరత్నం, రాయుడు శ్రీరామ్మూర్తి, బొల్లా నారాయణమూర్తి తదితరులతో కలిసి గీతకార్మిక సంఘం ఏర్పాటు చేశారు. నాడు కల్లుగీస్తున్న కార్మికులు అంసఘటితంగా ఉండటంతో వారు అనేక అవస్థలు, ఇబ్బందులు ఎదుర్కొని సంఘటితం చేశారు. జుత్తిగ మారియ్య ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పుట్టిన ఈ సంఘం అనతికాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతా విస్తరించింది. సంఘం చేసిన అనేక పోరాటాల వల్ల గీచే వాడిదే చెట్టుపై హక్కు, కల్లు వేలం పాటల రద్దు, కల్లు గుడిని, బడి, దేవాలయాల వద్ద తప్ప ఎక్కడైనా అమ్ముకోవచ్చుననే హక్కు, ఎక్స్‌గ్రేషియా, 50 ఏళ్లు పైబడిన వారికి పింఛన్ వంటి అనేక హక్కులు ఈ సంఘం ద్వారా సాధించుకోవడంలో మారియ్య ప్రముఖ పాత్ర వహించారు. కొణితివాడ ప్రాంతంలో అనేక తగువులను పోలీస్‌స్టేషన్లకు, కోర్టులకు వెళ్లకుండా పరిష్కార మార్గం చూపుతూ నాయ్యం చెప్పే పెద్దగా ఉండేవారు. ఆయన జీవితాంతం పేదలు, రైతులు, కార్మిక వర్గం పక్షాన నిలబడి రాజీలేని పోరాటాలు చేశారు. ఒకప్పుడు గ్రామ ప్రాంతాలు కళకళకలాడిన కల్లుగీత వృత్తిని నేటి పాలకుల తీరుతో తగినంత గుర్తింపు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. కేరళ రాష్ట్రంలో కల్లుగీతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. నాడు గ్రామాలకే పరిమితమైన తాటి కల్లు సేవనం నేడు పట్టణప్రాంతవాసులు సైతం కల్లును సేవించడం కోసం గ్రామలకు వస్తున్నారు. ప్రకృతి అందించిన దివ్యఔషధంగా గుర్తింపు పొందిన కల్లును దానిపై ఆధారపడి జీవిస్తున్నవారికి వెన్నుదన్నుగా ఉంటూ ఎంతో చరిత్ర ఉన్న కల్లుగీత కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుని అమరుల స్ఫూర్తితో కల్లుగీతను కాపాడుకోవాల్సిన అవసరమం ఎంతైనా ఉంది.

ఈ నెల 26వ తేదీ సోమవారం కల్లుగీత కార్మికోద్యమ నాయకులు, సిపిఎం సీనియర్ నేత అమరజీవి జుత్తిగ మారియ్య 16వ.వర్ధంతి సభ వీరవాసరం మండలంలోని బుదారాయుడుచెరువు ఆయన స్తూపం వద్ద నిర్వహించనున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం భీమవరం డివిజన్ కార్యదర్శి కడలి పాండు తెలిపారు. ఈ సభకు మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుత్తిగ నరసింహామూర్తి, జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి పాల్గొంటారని తెలిపారు.

వాహనదారులు హెల్మెట్లు ధరించాలి : సిఐ

ప్రజాశక్తి - తణుకు

వాహనదారులు తప్పక హెల్మెట్లు ధరించాలని సిఐ ముత్యాల సత్యనారాయణ అన్నారు. పట్టణంలో హెల్మెట్లు ధరించాలని కోరుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధించనున్నట్లు తెలిపారు. అనంతరం తణుకు ఫైనాన్షియల్ అసోసియేషన్ తరపున పోలీసులకు 22 హెల్మెట్లు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు సతీష్, హనుమంతరావు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



ఐసిజి మిషన్ అందిస్తున్న దాతలు

బాలుడి దాతృత్వం

ప్రజాశక్తి - ఆకివీడు

ఆపదలో ఉన్నవారికి ఎందరో సహకారాలు అందిస్తున్నారు. అందులో తాను కూడా ఒకడిగా ఉండాలన్నదే ఆ బాలుడి తపన. నలుగురికి ఉపయోగపడే పని తాను చేయాలన్నదే పదో తరగతి చదువుతున్న ఆ చిన్నారి కోరిక. అందుకు పెద్దవాళ్లు సహకరించారు. పెద్దల సహకారం ఆ బాలుడి కోరిక కొన్ని వేల మందికి ఉపయోగపడే అవకాశమేర్పడింది. స్థానికంగా 50 ఏళ్ల క్రితం లయన్స్ క్లబ్ ఏర్పాటుకు నడుం బిగించిన లయన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కలిదిండి అప్పల సూర్యనారాయణరాజు మనవడు కలిదిండి విష్ణు పదో తరగతి చదువుతున్నాడు. బాలుడి తపనతో స్థానిక లయన్స్ ఆసుపత్రికి సుమారు రూ.1.10 లక్షల విలువైన ఐసిజి మిషన్‌ను శనివారం అందించారు. స్థానిక ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో కంటి విభాగంలో రోగులకు ఐసిజి పరీక్షల నిమిత్తం ఈ మిషన్ ఉపయోగపడుతుందని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ ఎవి.సూర్యనారాయణరాజు తెలిపారు.

కాపు సంక్షేమ సేన రైతు విభాగ అధ్యక్షులుగా రాంబాబు

ప్రజాశక్తి - మొగల్తూరు

కాపు సంక్షేమ సేన రైతు విభాగ నియోజకవర్గ అధ్యక్షునిగా కొత్తపాలెంకి చెందిన కొత్తపల్లి రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరి రామజోగయ్య నియామకపత్రం అందించారని రాంబాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు రాంబాబును అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE Vth JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

O.S.No.507 of 2019

Between:

M/s Auroboindo Pharma Ltd., ...Plaintiff

AND

S.V.Rambabu & Others ... Defendants

To

1. S.V.Rambabu, S/o Satyanarayana, R/o H.No.6-163, Muppinasetti veedhi, POLAVARAM, West Godavari Dist. A.P PIN:534315. ...Defendants No.1

WHEREAS the Plaintiff filed the above suit against you for recovery of damages, the above suit is posted to 30-01-2023 for your appearance, you are hereby summoned to appear either in person or through your pleader with your defence if any at 10.30 a.m on the above said date before the Hon'ble Court failing which suit will be heard and determined exparte.

//BY ORDER OF THE COURT//

K.VENUGOPAL REDDY,
ADVOCATE,
H.No:4-92/2/A, 1st floor,
Opp: Meeseva &GHMC,
Chanda Nagar,
Hyderabad - 500050

IN THE COURT OF THE 1st ADDL JUNIOR CIVIL JUDGE - ELURU

O.S.No.247/2017

Ankena Rama krishna ...Petitioner/Plaintiff

And

Pinnamaneni Venkata Basava Shankara Rao and 34 Others ...Respondents/Defendants

పై నెంబరు దావాలో 7వ,11వ,12వ, 13వ,14వ,15వ,16వ,17వ,22వ,25వ,30వ ,32వ,D34 ప్రతివాదులు అయిన, **D7**.Suravapu veera venkata Rao, S/o.Surya Narayana, R/o.D.No.1-147, Tangellamudi, Eluru, **D11**. Kondaveeti Kiran Kumari, W/o.Matta Venkateswara Rao, R/o.D.No.23B-2-1, Kandakam Road, Eluru, **D12.**Vadduri Venkata Ranganayakamma, W/o.Bala Subrahmanyam, R/o.D.No.2-14, Rama krishnapuram, Eluru. **D13.**Kurakula Pothuraju, S/o.Anjaneyulu, R/o.D.No.25-7-6, Ameenapeta, Eluru. **D14.** Kurakula Bharathi, W/o.Pothu Raju, R/o.D.No.25-1B-2, Ameenapet, Eluru. **D15.**Bandi Malleswara Rao, S/o.Musalayya, R/o.D.No.1-23, Thangellamudi, Eluru. **D16.**Chadaram Adi lakshmi, W/o.Gangayya, R/o.D.No.3-14, Padamaraveedhi, Eluru. **D17.**Vadlapatla Venkata Ramana murthy, S/o.Nanda Rao, R/o.D.No.2-85, Powerpeta, Eluru. **D22.**Eluru Naga Satyanarayana, S/o.Pedakondalu, D.No.15-11-15, Adivarapu pet, Eluru. **D25.**Devineni Venkata Surya Babu Rajendra prasad, S/o.Not known, R/o.D.No. 1-186, Sainadha Nagar, Tangellamudi, Eluru. **D30.**Kanduri Venkata lakshmi, W/o.Not known, R/o.D.No.1-195, Sainadha Nagar, RTO Office, Tangellamudi, Eluru. **D32.**Pullakuva Subba Rao, S/o.Not known, R/o.D.No.1-86, Tangellamudi, Eluru. **D34.**Vadlapatla Sri Ranga Raju Suryudu, S/o.Nanda Rao, R/o.D.No.23-1-56, Satrampadu, Eluru, W.G.Dist అను వారికి సమన్లు అమలు కొరకు ది.28-12-2022న వాయిదా రోజు ఉదయం గం.10-00 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరక్షమందు దావా సంగతులు తీర్మానించెదరు.

E.Srinivasa Babu

Eluru Advocate, Eluru, W.G.Dt.

మహారాజశ్రీ అడిషనల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో, తాడేపల్లిగూడెం

CC.117/2020

మధ్య

మద్దాల శ్రీనివాసరావు, S/o.జ్యోతిశ్వరరావు, హిందూ, మేల్, R/o.జల్లికొమ్మర విలేజ్, గణపవరం మండలం. ...ఫిర్యాది

Vs

గవర నాగేశ్వరరావు, S/o.రామారావు, హిందూ, మేల్, R/o.Flat No.106, AB టవర్స్, N.S.Bose వీధి, తణుకు. ...ముద్దాయి

ఫిర్యాది తరపు దాఖలు చేసిన ప్రకటన U/o 5 రూల్ 20 C.P.C ప్రకారం కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

పై నంబరు కేసు నందు ఫిర్యాది ముద్దాయికి పలుమార్లు కోర్టు ద్వారా సమన్లు పంపినా ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోనందున ముద్దాయికి సమన్లు అమలు నిమిత్తం సబ్‌స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీకోర్టు వారు ఉత్తర్వులు యిచ్చినారు. కావున పై తెల్పిన కేసు CC 117/2020 లో మీరు ది.23-1-2023 తేదీన ఉదయం 10.30 ని.లకు పైకోర్టు వారి యెదుట హాజరు అయ్యి సంజాయిషీ తెల్పవలెను. లేనియెడల మీపై పరోక్షముగా తీర్మానం చేసి తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడును అని యిందు మూలంగా తెలియజేయడమైనది.

శిరిగినీడి విజయకృష్ణ

తణుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అడ్వకేట్
తేది.23-12-2022 తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.

SUMMONS UNDER ORDER V RULE 20 CPC

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ELURU

E.P.64/2020 in O.S.174/2017

Between:

Peddi Sunitha ...DHR/Plaintiff

And

Challa Sesha Kumari ...JDR/Defendant

To.

Challa Sesha Kumari, W/o.Ganga Raju, D.No.20D-12-20/21, Vasavari Street, 37 Division, Near RR Peta, Eluru.

DHR తరుపున దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరు EPలో JDRకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినను, అవి మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నందున, మీకు పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు వేసియున్నందున, పై కోర్టు వారి ఎదుట ది.04-01-2023 తేదీన ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా కాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు యున్న తెలియపరుచుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు. అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

కొఠారి క్రిష్ణ కిషోర్

ఏలూరు అడ్వకేట్, ఏలూరు.
06-12-2022 సెల్: 9948438590

పలుచోట్ల 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్రంలో ఎక్కడ చూసినా సమస్యలేనని, రాష్ట్ర ప్రజలకు ఇదేం ఖర్మ అని ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు కోటేశ్వర్‌రాజు ఆధ్వర్యంలో మండలంలోని గొల్లలకోడేరు గ్రామంలో ఎంఎల్‌ఎ రామరాజు అధ్యక్షతన శనివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రామరాజు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లు వేయటమే మానేశారని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అనంతరం ప్రజల సమస్యలపై ఎంఎల్‌ఎ రామరాజు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

భీమవరం రూరల్ : పార్టీ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి బొడ్డు మోహన్ ఆధ్వర్యంలో మండలంలోని దిరుసుమర్రు, గొల్లవానితిప్ప గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా వైసిపి జగన్ తన పాదయాత్రలో అనేక ఉచిత వాగ్దానాలు, హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక మరిచారన్నారు. పార్టీ అధ్యక్షులు రేవు వెంకన్న మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో సామాన్య మధ్యతరగతి ప్రజలు అధిక ధరలతో సతమతమవుతున్నారన్నారు. కార్యదర్శి కౌరు పృథ్వీశంకర్ మాట్లాడుతూ వైసిపి నాయకులు టిడిపి నాయకులపై దాడులతో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు.

నేరాలు - ఘోరాలు

భీమవరంలో రౌడీషీటర్ దారుణహత్య

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రౌడీ షీటర్ రౌతుల ఏసు(33) హత్యకు గురైన ఘటన శుక్రవారం అర్ధరాత్రి భీమవరంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రెండో పట్టణ పరిధిలోని చెట్టు కింద సాయిబాబా ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న ఏసు శుక్రవారం రాత్రి బిసి కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలకు వెళ్లి తిరిగి అర్ధరాత్రి సమయంలో ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో రెండో పట్టణ పరిధిలోని చెట్టు కింద సాయిబాబా ఆలయం సమీపంలోనే నివాసం ఉంటున్న గోవిందు, విజయ్ మరికొంతమంది వ్యక్తులు ఏసు కళ్లలో కారం కొట్టి ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేశారు. తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన ఏసు అక్కడికక్కడే మృతి చెందాడు. పాత కక్షల కారణంగానే ఏసును ప్రత్యర్థులు హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు. ఏసు సోదరుడు రఘుపై కూడా రౌడీషీట్ ఉండగా అతను ఇటీవల గంజాయి కేసులో అరెస్టు అయి జైలులో ఉన్నాడు. ఏసు స్నేహితుడు చెన్నం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు టూ టౌన్ సిఐ కె.కృష్ణకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU

O.S.583/2020

Between:

Bank of Baroda (Erstwhile vijaya Bank), Alamuru ...Plaintiff

Vs

Vemula Venkateswara another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు: 1.వేముల వెంకటేశ్వరరావు, S/o.సత్యనారాయణ, హిందువు, పురుషుడు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం. 2.వేముల శివశంకర్, S/o.సత్యనారాయణ, హిందువు, పురుషుడు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.26-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

T.Rama Devi
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU

O.S.295/2020

Between:

Bank of Baroda (Erstwhile vijaya Bank), Alamuru ...Plaintiff

Vs

Vemula Adi lakshmi another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు: 1. Vemula Adi lakshmi, W/o.వెంకట రత్నం, హిందువు, స్త్రీ, 60 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం. 2.వేముల ప్రసాద్, S/o.వెంకట రత్నం, హిందువు, పురుషుడు, 35 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.26-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU

O.S.292/2020

Between:

Bank of Baroda (Erstwhile vijaya Bank), Alamuru ...Plaintiff

Vs

Katta Anuradha another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు: 1.కట్టా అనురాధ, W/o.క్రిష్ణమూర్తి, హిందువు, స్త్రీ, 59 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం. 2.వేముల యర్రయ్య, S/o.సూరన్న, హిందువు, పురుషుడు, 63 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.27-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU

O.S.577/2020

Between:

Bank of Baroda (Erstwhile vijaya Bank), Tanuku ...Plaintiff

Vs

Midde Subbaiah ..Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు: 1.మిద్దే సుబ్బయ్య, S/o.గనిరాజు, హిందువు, పురుషుడు, 51 సం॥లు, డోరునెం.22-7-8, పాలకొల్లు. 2.వేముల అశ్విని కుమార్, S/o.భాస్కరరావు, హిందువు, పురుషుడు, 52 సం॥లు, డోరునెం.22-5-8, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.26-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU

O.S.661/2020

Between:

Bank of Baroda (Erstwhile vijaya Bank), Alamuru ...Plaintiff

Vs

Peethani Srinu another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు: 1.పీతాని శ్రీను, S/o.గాంధీ, హిందువు, పురుషుడు, వ్యవసాయం, పాలకొల్లు. 2.వేముల శ్రీనివాసు, S/o.భాస్కరరావు, హిందువు, పురుషుడు, వ్యవసాయం, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.27-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.Krishnaji
Advocate, Eluru.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU

O.S.343/2020

Between:

Bank of Baroda (Erstwhile vijaya Bank), Alamuru ...Plaintiff

Vs

Tholeti Rajeswari another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు: 1.తోలేటి రాజేశ్వరి, W/o.మూర్తి, హిందువు, స్త్రీ, వ్యవసాయం, పాలకొల్లు. 2.తోంట శ్రీనివాసరావు, S/o.రామారావు, హిందువు, పురుషుడు, వ్యవసాయం, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.26-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.Krishnaji
Advocate, Eluru.

TADEPALLIGUDEM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE

Roc.No.E1/2422/2022-23 **Dated: 23.12.2022**

S.No.	Name of work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs.)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	GGMP (Civil Works) 5 Nos (Roads & Drains)	GGMP Grant	20.00	24.12.2022 11.00 AM	02.01.2023 4.00 PM

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner
Tadepalligudem Municipality